బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గాంధీ



ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గ ముస్లింలకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ శుక్రవారం బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, చాలా పవిత్రమైన పండుగ అని అన్నారు. ఈద్గాల వద్ద, మసీదుల వద్ద అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని, ప్రశాంత వాతావరణంలో పండుగ నిర్వహించుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.

గార్బేజ్ కవర్ల అందజేత



జీహెచ్‌ఎంసీ సిబ్బందికి కవర్లను అందజేస్తున్న కార్పొరేటర్ నరసింహ

ఓల్డ్ బోయిన్‌పల్లి: బక్రీద్ పండుగ నేపథ్యంలో ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని ప్రతీ మసీదులో గార్బేజ్ కవర్లు పంపిణీ చేయాలని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం జీహెచ్‌ఎంసీ సిబ్బందికి గార్బేజ్ కవర్లను శుక్రవారం అందజేశారు. మసీదు వద్ద నిర్వాహకులకు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో జవాన్ రాజు, ఎస్ఎఫ్ఏ సంపత్‌కుమార్, రాజు, శ్రీనివాస్‌గౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

సుభాష్‌నగర్: మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఉప కమిషనర్ నరసింహ అన్నారు. బహదూర్‌పల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా జీహెచ్‌ఎంసీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను శుక్రవారం ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకురాలు లావణ్యగౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు పురుషులకు దీటుగా రాణించాలన్నారు. అదేవిధంగా కళాశాలలోని విద్యార్థులకు సరసమైన ధరలకే నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ హరిప్రియ, గాజులరామారం సర్కిల్ పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు దేవ కరుణ, వనిత, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్

మోతీనగర్: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని బీసీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. మూసాపేట డివిజన్ పాండురంగ నగర్‌లోని ప్రసన్న వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆయన ముఖ్య అతిథిగా హాజరై శ్రీవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రారంభోత్సవ సందర్భంగా వేద విన్నపం, లక్ష్మీపూజ, దీక్షాస్వీకారం, పుణ్యాహవాచనం, సామూహిక శ్రీ విష్ణుసహస్రనామ స్తోత్రపారాయణం, తీర్థప్రసాద వినియోగం వంటి పూజలతో ప్రారంభమయ్యాయి. శనివారం మహాకుంభ స్థానం, అగ్ని ప్రతిష్ఠ, అష్టాక్షరీ హోమం, అభిషేకం, ధ్వజారోహణం, పూర్ణాహుతి, నివేదన, తీర్థప్రసాద వినియోగం, శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, తీర్థప్రసాద వినియోగం, ఆదివారం శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి శాంతి కల్యాణోత్సవం, అన్నదాన కార్యక్రమం, శ్రీ విష్ణు సహస్రనామ పారాయణముతో స్వామివారి ఊరేగింపు, ఋత్విక్‌సన్మానం, నివేదన, తీర్థప్రసాద వినియోగం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ బాకారం బుచ్చయ్య, కార్యనిర్వహణాధికారి గుమ్మడిదల సుధాకర్ తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు విజయ, నర్సింహులు, రామకృష్ణ, దూడల జనార్ధన్ గౌడ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ తదితరులు

అమ్మవారికి ప్రత్యేక పూజలు

బాలానగర్: దీన్‌దయాల్ నగర్‌లోని దుర్గామాత ఆలయ ప్రారంభోత్సవానికి బస్తీ అధ్యక్షుడు విజయ్ భాస్కర్ రెడ్డి ఆహ్వానం మేరకు శుక్రవారం టీపీసీసీ ప్రొటోకాల్ కార్యదర్శి సూరజ్ తివారి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఎం. సతీష్, కంచి రాజు, కె. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి: దీన్‌దయాల్‌నగర్ కాలనీలో దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపన శుక్రవారం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు బండి రమేష్ విగ్రహ ప్రతిష్ఠ, శాంతి కల్యాణంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ విజయభాస్కర్



పూజల్లో పాల్గొన్న బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ తదితరులు

రెడ్డి, కార్యదర్శి హరిప్రసాద్ నాయుడు, లక్ష్మయ్య, శివచౌదరి ,శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, దుర్గయ్య, లక్ష్మణ్‌రెడ్డి, ముత్యాల రెడ్డి, సాయిరాం బస్నీ, సంజు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల పరిశీలన

కూకట్‌పల్లి: రేషన్ దుకాణాల వద్ద బియ్యం పంపిణీని శుక్రవారం బీజేపీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేపీ బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు వినోద్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా రేషన్ లబ్ధిదారులకు మోదీ ప్రభుత్వం ఒక్కొక్కరికీ ఐదు కిలోల చొప్పున ఒకేసారి మూడు నెలలకు సరిపడా ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయక కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న బియ్యం



పంపిణీ పథకాన్ని తామే ఇస్తున్నట్లు ప్రచారం చేసుకోవటం సిగ్గు చేటని విమర్శించారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు రఘురాం, బీజేపీ డివిజన్ సీనియర్ నాయకులు భగవంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోపి, సెక్రటరీలు సూరిబాబు, శేఖర్, గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.



ఛత్రపతి శివాజీ మహారాజ్ 351 పట్టాభిషేకం సందర్భంగా ఛత్రపతి శివాజీ యువసేన తెలంగాణ అధ్యక్షులు గోపాల్‌చారి కేపీహెచ్‌బీకాలనీ ఛత్రపతి శివాజీ యువసేన కార్యాలయం దగ్గర శుక్రవారం పనస మొక్కని నాటారు. కార్యక్రమంలో కోటే నర్సింగరావు, గ్రేట్‌ఫుల్ హెడ్ ఫౌండేషన్ బాలు, యాదయ్య, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

– కూకట్‌పల్లి

నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

కుత్బుల్లాపూర్: నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే వివేకానంద్‌గౌడ్ అన్నారు. జీడిమెట్ల డివిజన్ మహా నగర్ ఎస్టేట్స్‌లో రూ.11 లక్షల వ్యయంతో నిర్మించిన ఓపెన్ జిమ్, పార్కును శుక్రవారం ఆయన కార్పొరేటర్ తారాచంద్రారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పిల్లలకు ఆటవిడుపుగా, పెద్దలకు శారీరక, మానసిక ప్రశాంతత చేకూర్చడంలో పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి కుత్బుల్లాపూర్‌లోని అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, పార్కులను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో మహానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నార్లకంటి కుమార్, ఉపాధ్యక్షులు రవీందర్, ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి, కోశాధికారి ఎస్.ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు ప్రారంభం

రుక్మిణి ఎస్టేట్స్‌లో రూ.41.50 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే వివేకానంద్ అందుబాటులోకి తీసుకువచ్చారు. జీడిమెట్ల డివిజన్‌తో పాటు అన్ని ప్రాంతాల్లో ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు.

సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

మోతీనగర్: సమాజంలో చేతనైన సహాయం చేసినప్పుడే గుర్తింపుతో పాటు జీవితానికి సార్థకత ఉంటుందని దుట్టా రాఘవమ్మ ఇంటిగ్రిటీ వాలంటరీ ఎవల్యూషన్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డి. రవీంద్రనాథ్ ఠాగూర్ అన్నారు. మూసాపేట డివిజన్ మోతీనగర్ కమ్యూనిటి హాల్‌లో ఎన్నారై ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత ఫిజియోథెరపి సెంటర్‌కి పాదరక్షలు భద్రపరచడానికి రెండు ర్యాక్‌లను శుక్రవారం ఉచితంగా అందజేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ దేవదాస్, డాక్టర్ కామాక్షి తదితరులు పాల్గొన్నారు.



ర్యాకులను అందజేస్తున్న సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రవీంద్రనాథ్ ఠాగూర్ తదితరులు

కనకదుర్గ ఆలయ వేడుకలు ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీకాలనీ, 3వ ఫేజ్‌లో కనకదుర్గాదేవి 25వ వార్షిక రథోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. వేడుకలు ఆదివారం వరకు నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు బైరెడ్డి గోపాల్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటలకు అమ్మవారికి అభిషేకం, 8.30 గంటలకు బ్రహ్మోత్సవ కలశస్థాపన, 9 గంటలకు శ్రీ ప్రత్యంగిరా బగళాముఖి హోమం, 6:30 గంటలకు ధ్వజారోహణం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం ఉదయం 6 గంటలకు అమ్మవారికి అభిషేకం, 9 గంటలకు కంకుమ పూజ, 10 గంటలకు లక్ష్మీనరసింహ స్వామి వారి శాంతి కల్యాణం, మధ్యాహ్నం 12:30 గంటలకు అన్న సమారాధన, ఆదివారం ఉదయం 6 గంటలకు అమ్మవారికి అభిషేకం, 9 గంటలకు చండీ హోమం, 11 గంటలకు పూర్ణాహుతి, 11:30 గంటలకు శిఖరాభిషేకం వంటి పూజా కార్యక్రమాలతో వార్షిక రథోత్సవాలు పూర్తి అవుతాయని తెలిపారు.



బక్రీద్‌ను ప్రశాంతంగా జరుపుకోవాలి



ఈద్గా స్థలాన్ని శుభ్రం చేస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, సిబ్బంది

ఆల్విన్‌కాలనీ: బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఎల్లమ్మబండలోని గుడ్‌విల్ హోటల్ చౌరస్తాలోని ఈద్గాలో ముస్లింలు ప్రార్థనలు చేసుకోవటానికి అనువుగా ఈద్గా స్థలాన్ని జీహెచ్‌ఎంసీ సిబ్బదితో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్ ప్రజలందరికి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, షౌకత్‌అలీ మున్నా, సమ్మద్, ఖాజా, రాజు గౌడ్, జీహెచ్‌ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్‌ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌లో నివసించే వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న దొడ్ల రామకృష్ణగౌడ్ శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో సాయి, కాలనీ వాసులు పాల్గొన్నారు.